క్లుప్తంగా

బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి

ఆత్మకూరు (ఎం) : మండలంలోని సింగారం గ్రామంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆదివారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మ, సర్పంచ్ జామ యాదగిరి, ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్, భాషబోయిన ఉప్పలయ్య, యాస ఇంద్రారెడ్డి, కోరే భిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరుశురాం, మీది సాగర్, కిరణ్, ప్రభాకర్ రెడ్డి, చిప్పలపెల్లి యాదగిరి, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వేసవి శిక్షణ ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: జిల్లా యువజన, క్రీడల కార్యాలయం సహకారంతో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి వేసవి శిక్షణ ప్రారంభమవుతుందని క్లబ్ మండల అధ్యక్షుడు చిలివేరు సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తైక్వాండ్, క్రాఫ్ట్, పేయింటింగ్, వాలిబాల్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ నెల రోజుల పాటు ఉంటుందని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త వల్లందాస్ గణేష్ ఇటీవల మృతి చెందాడు. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీఎస్పీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఉప్పల జహంగీర్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో చలో హైదరాబాద్ తెలంగాణ భరోసా సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ బండారు రవివర్ధన్, కొమ్ము జగన్, తప్పెట అంజనేయులు, వడ్డేపల్లి యాదగిరి, కొండమడుగు మల్లేశ్, భాస్కర్, లింగస్వామి పాల్గొన్నారు.

వలిగొండ : మే 7న హైదరాబాద్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుండు కృష్ణ, చేగురి అజయ్, ఎడవెల్లి చందు, శేఖర్, గణేష్,వాసు, చంటి, దినేష్ పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ తరగతులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన ఎంసెట్, నీట్ శిక్షణ తరగతులు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సరోజమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రతిభ కనబర్చాలన్నారు.

చక్రధర్ గౌడ్ దంపతుల అరెస్ట్ అప్రజాస్వామికం

వలిగొండ : బీజేపీ నాయకుడు చక్రధర్ గౌడ్ దంపతుల అరెస్ట్ అప్రజాస్వామికమని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పళ్లగొర్ల మోదీ రాం దేవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు.. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి ఆదుకుంటున్న చక్రధర్ గౌడ్ దంపతులను అరెస్టు చేయడం అప్రజా స్వామికమన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లి మంజునాథ్,ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్, భాస్కర్ పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో పూజలు

భువనగిరి : మండలంలోని చీమలకొండూర్ గ్రామంలో ఆదివారం దుర్గమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్‌గౌడ్, అచ్చయ్యగౌడ్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, కృష్ణమూర్తి, విజయ్, నాగయ్య, శివకుమార్, శివానంద్, స్వామి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మోటకొండూర్ : మండల కేంద్రానికి చెందిన వడ్డెబోయిన పద్మకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.22వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిరబోయిన నర్సింగ్‌యాదవ్, బాల్ద లింగం, బొట్ల నర్సింహ, బొలగాని మోహన్, రేగు చంద్రయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులకు మోక్షమెప్పుడో!

- రామన్నపేట - ఎన్నారం రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు
- పనులు చేసేందుకు ముందుకు రాని కాంట్రాక్టర్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



జనంపల్లి-ఇస్కిళ్ల గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్డు

రామన్నపేట : మండలకేంద్రం నుంచి ఎన్నారం వరకు గల ఆర్అండ్‌బీ రోడ్డు మరమ్మతుల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. రామన్నపేట మండలకేంద్రం నుంచి జనంపల్లి, ఇస్కిళ్ల, కక్కిరేణి, ఎన్నారం గ్రామాల మీదుగా ఆర్అండ్‌బీ రోడ్డు కలదు. ఐదు గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్డుగుండా మండలకేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారు. దశాబ్దకాలంగా రోడ్డు మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్డంతా పూర్తిగా ధ్వంసమైంది. కొన్ని ప్రాంతాల్లో బీటీరోడ్డు ఆనవాళ్లు లేకుండా పోయాయి. దీంతో ఈ రోడ్డుగుండా ప్రయాణించాలంటేనే ప్రజలు జంకుతున్నారు. అయితే రోడ్డు మరమ్మతుల కోసం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారు.

రూ. 3.25కోట్లు మంజూరు..

మండలకేంద్రం నుంచి 4కి.మీ మైలురాయి వరకు రోడ్డు మరమ్మతులకు రూ. 90లక్షలు, 4కి.మీ నుంచి 15/4వ కి.మీ వరకు మరమ్మతులకు రూ. 2.35కోట్లు మంజూరయ్యాయి. రెండేళ్ల క్రితం టెండర్లు పిలువగా ఒక సంస్థ ముందుకు వచ్చినప్పటికీ అగ్రిమెంట్ చేసుకోకుండానే తప్పుకుంది. ఆ తరువాత పెరిగిన ధరలకు అనుగుణంగా ఎస్టిమేట్స్ మార్చి టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రావడం లేదు. ఇప్పటికీ ఐదు పర్యాయాలు టెండర్లు పిలిచినట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

చాలా ఇబ్బంది పడుతున్నాం



రామన్నపేట-కక్కిరేణి బీటీరోడ్డు అధ్వానంగా తయారైంది. బీటీ లేచి పోయి గుంతలు ఏర్పడ్డా యి. బైక్‌లు అదుపు తప్పి పడిపోతున్నాయి. ఈ రోడ్డుగుండా ప్రయాణించాలంటే భయపడి ఎన్నారం మీదుగా చుట్టూ తిరిగి పోవాల్సి వస్తుంది.

– వేముల అనిల్, కక్కిరేణి

మరమ్మతులు చేయాలి



రోడ్డు బాగా లేదని ఆటోలు, బస్సులు నడువడం లేదు. స్వంత వాహనాలు లేనివారు ఎన్నారం వరకు నడిచివెళ్లి అక్కడ నుంచి మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. నిధులు మంజూరు అయినట్లు తెలుస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవచూపి మరమ్మతు పనులు త్వరగా చేయించి ఇబ్బందులు తొలగించాలి.

– అర్రూరి దామోదర్, కక్కిరేణి

మళ్లీ టెండర్లు పిలుస్తాం

రోడ్డు మరమ్మతులు రెండు బిట్లుగా నిధులు మంజూరయ్యాయి. కరోనా కంటే ముందు ఒక సంస్థవారు ముందుకు వచ్చి టెండర్ వేశారు కానీ అగ్రిమెంట్ చేసుకోలేదు. ఇప్పటికి నాలుగు సార్లు టెండర్ పిలువడం జరిగింది. కొత్త ఎస్టిమేట్‌తో మళ్లీ టెండర్లు పిలువడం జరుగుతుంది. టెండర్లు పూర్తి కాగానే పనులు చేయించడం జరుగుతుంది.

– పి.రాజశేఖర్, ఆర్అండ్‌బీ ఏఈ, రామన్నపేట

రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి



ఈదురు గాలులకు నేలవాలిన పంట పొలాన్ని పరిశీలిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

భూదాన్‌పోచంపల్లి : అకాలవర్షంతో దెబ్బతిన్న వరిపంటలకు పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ముక్తాపూర్‌లో నేలకొరిగిన వరిచేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తరుగు పేరుతో రైతులను నష్టపరచకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బంగారు మైసమ్మ తల్లి బోనాల ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొలనుకొండ లింగస్వామి, సురేందర్, శ్రీశైలం, లింగస్వామి, కార్తీక్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రిని కలిసిన నారాయణరెడ్డి

భువనగిరిటౌన్ : ట్రిబుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి ఆదివారం ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులతో కలిసి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసారు. వెంటనే అలైన్‌మెంట్ మార్చేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మల్లేష్, పాండు, శివ, భిక్షపతి, అనిల్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఎమ్మెల్యేల పేర్లు బహిర్గతం చేయాలి



నిరసన ప్రదర్శన చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: దళిత బంధులో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల పేర్లు బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని రైతుబజార్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య, నల్ల చంద్రస్వామి, దుబ్బ రామకృష్ణ, మంద శంకర్, ఇటుకల దేవేందర్, సందేల శ్రీనివాస్, దానయ్య, ప్రేమ్, జహంగీర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరవధిక సమ్మె



వలిగొండ : సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



రామన్నపేట : ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్యదర్శులు

వలిగొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీసం వెంకటేశ్వర్లు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాస్, శివ, సురేశ్, హుస్సేన్, చంద్రమౌళి, రమేష్, శ్రీశైలం, విజయ్ , మౌనిక ఉన్నారు.

బొమ్మలరామారం : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మె ఆదివారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో కుశంగల భాను, హనుమాన్, వెంకటరమణ, పద్మజ సురేంద్ర నాథ్, రమాదేవి, స్వప్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె ఆదివారం మూడవ రోజుకు చేరింది. సమ్మెలో బాగంగా మండలపరిషత్ కార్యాలయం వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం వరకు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చంద్రశేఖర్, పవన్‌కుమార్, స్వరూప, రసూల్, నరేష్‌కుమార్, రమేష్, అయ్యప్పరెడ్డి, వణు, వెంకటేష్, శిరీష, రమాదేవి, సుధ, పావని, లావణ్య, ఉమాశంకర్, మహేష్, విఠల్, ఉపేందర్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు దార మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, అల్తాఫ్, సందీప్‌రెడ్డి, సోమేష్‌నాయక్, వెంకటేశ్, నాగరాజు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరీ జయంతి



భువనగిరి : కుంకుమార్చన పూజలు నిర్వహిస్తున్న భక్తులు



సంస్థాన్‌నారాయణపురం : కుంకమార్చన పూజలో పాల్గొన్న మహిళా భక్తులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ మాత విగ్రహానికి పంచామృత అభిషేకం, అర్చన, హారతులు, సామూహిక కుంకుమార్చన నిర్వహించి అనంతరం నైవేద్యాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రవీందర్, కార్యదర్శిచంద్రశేఖర్, కోశాధికారి భాస్కర్, జోన్ చైర్మన్ మంచాల ప్రభాకర్, సభ్యులు సోమన్న, ప్రభాకర్ అర్చకులు నరేంద్ర శర్మ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ జయంతి వేడుకలను ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సోమవరపు సత్తయ్య, కాంశెట్టి శైలజభాస్కర్, మంచికంటి భాస్కర్, చంద్రశేఖర్, పాలడుగు వెంకేటస్, దాచేపల్లి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, తడకమళ్ల శ్రీనివాస్, కటకం ప్రశాంత్, ఉప్పల కేధారి, భిక్షమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో వాసవి మాత దేవాలయంలో కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, ఆంజనేయస్వామి అభిషేకం, రుద్రాభిషేకం చేసి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వీరమళ్ళ కేశవులు, ఇడికుళ్ళ సురక్షితం, ప్రేంచందర్, సాధు వెంకన్న, ఉమాశంకర్, మురారిశెట్టి వెంకటయ్య, రమేష్, బెలిదె ఆశోక్, పాండరీనాథ్, బుచ్చిరాములు, లవకుమార్, నాగరాజు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వాసవి కన్యకాపరమేశ్వరీ మాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ మాత చిత్రపటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్లపల్లి సోమయ్య, పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి బుక్క విశ్వనాథం, ప్రతినిధులు గౌరు చంద్రశేఖర్, అనంతుల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సోమయ్య, రంగయ్య, చంద్రశేఖర్, గౌరు ప్రకాష్, ఆంజనేయులు, శామిశెట్టి ఉపేందర్, వెంకన్న, మురారిశెట్టి శ్రీధర్, పందిరి వెంకన్న, మురారిశెట్టి అనిల్, సురేష్ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వాసవీ మాత జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, బజ్జూరి నాగరాజు, తాడిశెట్టి ప్రభాకర్, బుక్కా కృష్ణమూర్తి, గట్టు సత్యనారాయణ, శ్యాంశెట్టి శ్రీనివాస్, సతీష్, భువనగిరి మల్లేషం, కొత్త రమేష్, సంతోష్, తాడిశెట్టి లింగమూర్తి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహా కవి శ్రీశ్రీకి నివాళి



మోత్కూరు : శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజా భారతి సభ్యులు



భువనగిరిటౌన్: మాట్లాడుతున్న సామ మల్లారెడ్డి

మోత్కూరు : తెలుగు సాహిత్యాన్ని ఆధునిక భావాలతో కొత్త పుంతలు తొక్కించిన మహా కవి శ్రీశ్రీ అని ప్రజా భారతి అధ్యక్షులు, కవి దేవినేని అరవిందరాయుడు అన్నారు. ఆదివారం మోత్కూరు శాఖా గ్రంథాలయంలో ప్రజా భారతి సాహితి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీ శ్రీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూటాల వంటి అక్షరాలతో సాహితి ప్రపంచాన్ని ఏలిన యుగ పురుషుడని, సంప్రదాయ కవిత్వాన్ని అభ్యుదయ మార్గంలో నడిపించిన సాహితి వైతాళికుడని శ్రీశ్రీని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ సలహాదారు ఎం.సోమయ్య, ప్రధాన కార్యదర్శి గుమిడెల్లి వెంకన్న, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు, కోమటి మత్స్యగిరి, సభ్యులు బయ్యని రాజు, బాబుచారి పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణంలోని సుందరయ్య భవన్‌లో మహాకవి శ్రీశ్రీ జయంతి సందర్భంగా శ్రీ శ్రీ కవితాగానాన్ని ఆదివారం నిర్వహించారు . కార్యక్రమంలో ఎస్. మల్లారెడ్డి, చిన్నయ్య, ఏబూషి నరసింహా, శ్రీనివాసచారి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్,భాస్కర్ నాయకులు ఎం.సైదులు, ఎం.సత్యం, లక్ష్మీనర్సింహారెడ్డి, షేక్ హమీద్‌పాషా, బండారు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

‘మన్ కీ బాత్’ తిలకించిన బీజేపీ నాయకులు



మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమ 100 వ ఎపిసోడ్‌ను ఆదివారం స్థానిక బీజేపీ నాయకులు సామూహికంగా వీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోలీడర్ మాయ దశరథ, మైనార్టీ మోర్చా నాయకులు మహమూద్ , కౌన్సిలర్ కవితా నర్సింహా చారి పాల్గొన్నారు.

మోత్కూరు : భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమ 100వ ఎపిసోడ్‌ను ఆదివారం స్థానిక బీజేపీ నాయకులు సామూహికంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ కొణతం నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, దొంతి నరసింహారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు బయ్యని రాజు, మరాటి అంజయ్య, వెంకన్న, చేకూరి మల్లేష్, కందుకూరి ప్రకాష్, అనిల్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: ప్రధాని మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక బీజేపీ నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, ఆకుల రమేశ్, వంకుడోత్ శ్రీనివాస్, శ్రీనివాస్, భాస్కర్, విజయ్, శ్రీహరి, రమాలీలా విజయ, మహిళ మండల అధ్యక్షురాలు గోనే స్వరూప, శత్రునాయక్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఆదివారం మోదీ మన్‌కీ బాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, అధికార ప్రతినిధి కొంతం శంకర్, మండల అధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, పల్లెకాడి బస్వయ్య, లింగస్వామి, బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ నాయకు సామూహికంగా వీక్షించారు. కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మండల, మున్సిపల్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, శ్రీధర్‌బాబు, దాసోజు భిక్షమాచారి, గోవర్ధన్ రెడ్డి, ఊడుగు యాదయ్య, రాజేందర్, బుచ్చయ్య, ధనుంజయ, భిక్షపతి, ధనుంజయ, రఘునాథ్, నారాయణ, వెంకటేశం, వెంకటాచారి, మురళి, నరహరి, ప్రభాకర్, అయిలయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మత్స్యకారులు

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన మత్స్యకారులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని ఆదివారం కలిశారు. మత్స్యకార భవనం కోసం నిధులు మంజూరు చేసినట్లు మత్స్యకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్ గౌడ్, సర్పంచ్ సంతోషరమేష్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన తహసీల్దార్

రామన్నపేట : రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని ఆదివారం తహసీల్దార్ల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి, రామన్నపేట తహసీల్దార్ వి.ఆంజనేయులు కలిశారు. ఆయనవెంట పలు మండలాలకు చెందిన తహసీల్దార్‌లు ఉన్నారు.

రైతులు మోసపోవొద్దు

చౌటుప్పల్ : రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవొద్దని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పీపల్ పహాడ్, డి.నాగారం, కొయ్యలగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన ప్రారంభించారు. అదే విధంగా మంధోళ్లగూడెం, ఎస్.లింగోటం, అంకిరెడ్డిగూడెం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు చీర్క రాణిరంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్, రిక్కల ఇందిరసత్తిరెడ్డి, ఎంపీటీసీ సుర్గు రాజమ్మ, జెల్ల ఈశ్వరమ్మ, సీఈవో ఎరుకల రమేష్, డైరెక్టర్లు పానుగోతు సూర, దొడి బాలరాజు, ఎస్.శ్రీనివాస్, అంజిరెడ్డి, కృష్ణ, యాదగిరిరెడ్డి, వై.రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయ బ్రహ్మోత్సవాలు

వలిగొండ : మండలంలోని వెలువర్తిలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దశమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదాద్రి ప్రధాన అర్చకులు కారంపూడి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు వేదమంత్రోచ్చరణల మధ్య కల్యాణ తంతును జరిపించారు. సీలోజు బ్రహ్మచారి జ్ఞాపకార్థం వారి కుమారుడు సతీష్ శ్వేత దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నానమాల ఉప్పలయ్య, సర్పంచ్ పసల అన్నామేరి శౌరి,ఎంపిటిసి ఎడవెల్లి సతమ్మ యాదయ్య,ఉపసర్పంచ్ తక్కెళ్ళ శ్రావణి, ధర్మకర్తలు చిట్టోజు వెంకటనారాయణ,కోడితాల విజయ్,బూడిద సుగుణ,కల్కూరి ఉష,గంజి నారాయణ,గంజి రామకృష్ణ,భక్తులు పాల్గొన్నారు.



తాళిబొట్టు చూపిస్తున్న వేద పండితులు

వైభవంగా కల్యాణ మహోత్సవం



భువనగిరి : కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

భువనగిరి : పట్టణంలోని నల్లగొండ చౌరస్తా వద్ద శ్రీ సీతారామాంజనేయ ఆలయం ఆవరణలోని బ్రహ్మంగారి దేవాలయంలో స్వామి వారి కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు కొండపర్తి బాలచారి, కౌన్సిలర్ స్వామి, నర్సింహ చారి,రాజు, విశ్వరూపచారి, దేవందర్, నరేంద్రచారి, రమేష్, నాగరాజు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలకు బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్‌లు హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మల్లేష్, కుమారస్వామి, కృష్ణాచారి, రామాచారి, శ్రీనివాస్‌చారి. శంకర్, వెంకటాచారి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. పట్టణ కేంద్రంలోని శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయంలో ఆదివారం భ్రమ్మరాంబ -మల్లికార్జునస్వామిల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణ వేడుకల్లో ఏఐసీసీ సభ్యురాలు పాల్వాయి స్రవంతి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.


హైవేపై వెలగని విద్యుత్ దీపాలు



పగిడిపల్లి వద్ద జాతీయ రహదారిపై వెలగని లైట్లు

భువనగిరిటౌన్ : వాహనాలతో నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారి కారుచీకట్లో మగ్గుతోంది. జాతీయ రహదారిపై డివైడర్ల మధ్యలో ఏర్పాటు చేసిన లైట్లు వెలగడం లేదు. దీంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొంటున్నాయి. ఇప్పటికైనా హైవే జాతీయ రహదారి సిబ్బంది స్పందించి డివైడర్ మధ్యన ఉన్న లైట్లు వెలిగేలా చర్యలు తీసుకుని ప్రమాదాల జరకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మే డే వారోత్సవాలను జయప్రదం చేయాలి



వలిగొండ : మాట్లాడుతున్న సుదర్శన్

మోత్కూరు : మే డే వారోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సోమవారం ఉదయం 8 గంటలకు పాటిమట్ల గ్రామంలో రెడ్‌షర్ట్ వలంటీర్స్‌తో ర్యాలీ, మే డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఆలిండియా వివర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ వనం శాంతికుమార్, జిల్లా కార్యదర్శి ఎం.డీ.జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేషం, మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి హాజరవుతారని తెలిపారు.

వలిగొండ : మే డే వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడ సుదర్శన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల అంజయ్య, పోలే పాక యాదయ్య, ఆదిమూలం రమేష్, కనకబోయిన ఆంజనేయులు,సుద్దాల సాయి కుమార్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గోదళ్ల భూషణం అన్నారు. ఆదివారం ఆ పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు పబ్బు యాదయ్య, బీమగాని నర్సింహ, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, సంగెం గణేశ్, సుర్కంటి సాయిరెడ్డి, కంటె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

రామన్నపేట : మండలంలోని బి.తుర్కపల్లి లో బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలను ఆదివారం కనులపండువగా నిర్వహించారు. గణపతి, నవగ్రహ, జలాదివాస, పుష్పాదివాస, ధాన్యాదివాస, శయ్యాదివాస పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెరుకు సోమయ్య, ఎంపీటీసీ సతీష్, ఉప సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదయ్య, అంజయ్య, నర్సిరెడ్డి, జాన్‌రెడ్డి, కుమార్, శ్రీను, జె.నర్సింహ, సత్తయ్య, సైదులు పాల్గొన్నారు.

ఆలయ స్వాగత తోరణం ప్రారంభం

తుర్కపల్లి: మండలంలోని వెంకటాపూర్ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ స్వాగత తోరణాన్ని ఆదివారం టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ దాత దాడి రవీందర్‌రెడ్డి, ఆర్ఆర్ డెవలపర్స్ యాజమాన్యం, గ్రామస్తులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.